గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే బాలూనాయక్

డిండి:అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి /చందంపేట(దేవరకొండ)/దేవరకొండరూరల్, సెప్టెంబర్ 26 : గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. ఎస్‌డీఎఫ్ నిధులు రూ.15 లక్షలతో కొండమల్లేపల్లి మండలంలోని చెన్నారం, గన్యానాయక్‌తండా గ్రామాలకు మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఏర్పాటు చేస్తున్న పైప్‌లైన్ పనులను, గన్యానాయక్‌తండాలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. దేవరకొండ మండల పరిషత్ కార్యాలయంలో మంచినీటి సరఫరా విభాగానికి చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించి 10వ గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాహత్‌అలీ, మాజీ ఎంపీపీ జాన్‌యాదవ్, యూనుస్, పున్న వెంకటేశ్వర్లు, రుక్మారెడ్డి, హనుమంతు వెంకటేశ్‌గౌడ్, సురేశ్‌గౌడ్ పీఏసీఎస్ చైర్మన్ వేణూధర్‌రెడ్డి పాల్గొన్నారు. కొండమల్లేపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణూధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎంఏ సిరాజ్‌ఖాన్, నాయకులు పస్నూరి యుగేంధర్‌రెడ్డి, దూదిపాల శ్రీధర్‌రెడ్డి, ఉట్కూరి వేమన్‌రెడ్డి, కొట్ల జగదీశ్, బొడిగె శంకర్‌గౌడ్, మధునాయక్, రమావత్ జగన్‌నాయక్, లాలూనాయక్, మాజీ సర్పంచులు రమావత్ రాములునాయక్, రమావత్ భీంసింగ్‌నాయక్, దామోదర్‌రెడ్డి, అనితారాములునాయక్, పవన్‌నాయక్, రమావత్ తుకారం, జంగిటి వెంకటేశ్ పాల్గొన్నారు.

108 అంబులెన్స్ ప్రారంభం

డిండి : మండలానికి కేటాయించిన 108 వాహనాన్ని గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆవరణలో ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్, డీఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం వాలిల్‌కోల్‌లో హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేస రవి, ఎంపీడీఓ దానేల్, మండల వైద్యాధికారి శైలి, నాయకులు వెంకటేశ్వర్‌రావు, రాజేశ్‌రెడ్డి, కాశన్న, భాస్కర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, గుర్రం రాములు, శిష్టువర్ధన్‌రెడ్డి, భగవంతరావు, డాక్టర్ వెంకటేశ్ పాల్గొన్నారు.

సమాజానికి అవసరమయ్యే వార్తలకు ప్రాధాన్యం ఇవ్వాలి

● పీఐబీ వర్క్‌షాప్‌లో జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

నీలగిరి, సెప్టెంబర్ 26 : సంచలన వార్తలకు కాకుండా సమాజానికి అవసరమయ్యే వార్తలకు సముచిత స్థానం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో పీఐబీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మనల్ని మనం నవీకరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోషణ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ మన దైనందిన జీవితంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, మనం తినాల్సిన వాటి గురించి తెలిపేలా ఉందన్నారు. సైబర్ క్రైమ్స్‌పై సైబర్ క్రైమ్ డిప్యూటీ ఎస్పీ టి. లక్ష్మీ నారాయణ అవగాహన కల్పించారు. ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ లేదా 1930 నంబర్‌కు సైబర్ మోసాన్ని తెలియజేయవచ్చన్నారు. పీఐబీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, వక్త దిలీప్ కుమార్‌రెడ్డి, జిల్లా ఫిల్డ్ పబ్లిసిటీ అధికారి కోటేశ్వరరావు పలు అంశాలను పీఐబీ పనితీరుపై అధికారులు గాయత్రి, శివచరణ్‌రెడ్డి అవగాహన కల్పించారు. డీపీఆర్‌ఓ వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

● సీపీఎం జిల్లా కార్యదర్శి సుధాకర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

మాడ్గులపల్లి, సెప్టెంబర్ 26: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పాములపాడు గ్రామంలో నిర్వహించిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ, ప్రజల మధ్య వైషమ్యాలను పెంచుతుందన్నారు. లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చి కార్మికులను ఇబ్బందులకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. రైతులందరికీ రుణమాఫీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. సమావేశంలో నాయకులు డబ్బికార్ మల్లేశ్, శ్రీనివాస్, పుల్లెంల శ్రీకర్, నాగమణి, దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, పాదూరి గోవర్ధని, వెంకట్‌రెడ్డి, చింతచెర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

టూటౌన్ ఎస్‌ఐ రాంబాబుకు ఉత్తమసేవా అవార్డు

డీజీపీ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్‌ఐ

మిర్యాలగూడ, సెప్టెంబర్ 26: పిటిషన్ మేనేజ్‌మెంట్ ఎంక్వయిరీ ఆఫీసర్‌గా మిర్యాలగూడ టూటౌన్ ఎస్‌ఐ బి.రాంబాబు ఎంపికయ్యారు. గురువారం రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రాష్ట్రంలోనే కేసుల దర్యాప్తు, పిటిషన్ మేనేజ్‌మెంట్ విభాగంలో అత్యుత్తమ పనితీరు కనబర్చడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో మిర్యాలగూడ టూటౌన్ పోలీస్ స్టేషన్ రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. ఎస్‌ఐ రాంబాబును ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అభినందించారు.

28న మున్సిపల్ సాధారణ సమావేశం

నీలగిరి, సెప్టెంబర్ 26 : నల్లగొండ మున్సిపల్ సాధారణ సమావేశం ఈ నెల 28న చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ హాల్లో నిర్వహించనున్నట్లు కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ప్లాటు అమ్మబడును
సూర్యాపేట, తాళ్ళగడ్డలో 356 చ॥గ, (32 ఫీట్స్/100 ఫీట్స్) 3 ఫేస్ రోడ్స్ గల ప్లాట్ అమ్మకమునకు గలదు. చ॥గ॥ 20K ఆసక్తి గలవారు సంప్ర॥9666592626.

NLG-
BUSINESS OFFER
★ పెట్టుబడి పెట్టండి.. ప్రతిరోజూ సాయంత్రం లాభాలు పొందండి... వ్యాపారం చేయాలనుకునే వారికి అవకాశం. ఆఫీస్: ఎల్.బి.నగర్, హైదరాబాద్. 8897651635.
NT-338767

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిన ఐలమ్మ

● ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, వేముల వీరేశం
● జిల్లా వ్యాప్తంగా ఐలమ్మ జయంతి

మిర్యాలగూడ : ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, వేముల వీరేశం

మర్రిగూడ : ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

దేవరకొండలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

నార్కట్‌పల్లి : చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

మిర్యాలగూడ, సెప్టెంబర్ 26: తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిన వీర నారి చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, వేముల వీరేశం అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గురువారం రజక సంఘం అధ్యక్షుడు యర్రబెల్లి దుర్గయ్య ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డులో గల ఐలమ్మ విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకల్లో వారు పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దొరల ఆగడాలను ఎదురించిన వీరనారి ఐలమ్మ నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, నాయకులు యాదగిరి, బాసాని వెంకటేశ్వర్లు, తుకారం, పిచ్చయ్య, నాగేశ్, వేమవరపు భీమరాజు, చంద్రయ్య, సైదులు, పిచ్చయ్య, ఎల్లయ్య, నారాయణ, రాచూరి భిక్షం పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ

మర్రిగూడ : మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య సోదరులను ఎమ్మెల్యే అభినందించారు. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారా అంటూ ఆయనను ప్రశ్నించిన ఎమ్మెల్యే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారు పైసలు రెడీ చేసుకోవాలంటూ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుభం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ, రజక సంఘం మండలాధ్యక్షుడు కొల్కులపల్లి యాదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పగడాల లింగయ్య, నాయకులు రామదాసు శ్రీను, మేదరి యాదయ్య, వెన్నమనేని రవీందర్‌రావు, మాస శేఖర్, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి : చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మండల కేంద్రంలోని తన నివాసంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు యానాల అశోక్‌రెడ్డి, బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, చిరుమర్తి యాదయ్య, మల్ల బాలకృష్ణ, కర్నాటి ఉపేందర్, వెంకట్‌రెడ్డి, కొత్త నర్సింహ, దుబ్బాక శ్రీధర్, దేవేందర్, రమేశ్, దోసపాటి విష్ణుమూర్తి పాల్గొన్నారు.

దేవరకొండలో..

చందంపేట(దేవరకొండ) : దేవరకొండ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుభాశ్‌గౌడ్, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, పొట్ట మధు, తులసీరాం, నాగవరం ప్రభాకర్‌రావు, ఇలియాస్ పటేల్, బాబా, చంద్రమౌళి, జానిబాబా, అఫ్రోజ్, లక్ష్మణ్, రమేశ్‌గౌడ్, లక్ష్మీకాంత్, గుండాల వెంకట్, శ్రీను పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు

నల్లగొండ రూరల్ : చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఐలమ్మ చిత్రపటానికి అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఐలమ్మ చిత్రపటాకి పూలమాల వేసి అధికారులు, సిబ్బంది నివాళులర్పించారు. కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ నటరాజ్, కలెక్టరేట్ ఏఓ మోతీలాల్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, దుడుకు లక్ష్మీనారయణ, ఆయా మండలాల ఎంపీడీఓలు, తాసీల్దార్లు, ఎస్‌ఐలు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలి

● ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారయణ

ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ,ఎంబీసీ సంఘాల నాయకులు

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 26: చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో బీసీ, ఎంబీసీ సంఘాల ఆధ్వర్యంలో రజక భవన్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారయణ, చీర పంకజ్ యాదవ్, చిలుక రాజు చెన్నయ్య, పగిళ్ల సైదులు, నగేశ్, చింతల వెంకన్న పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

పీఏపల్లి : ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

చండూరు : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ వైర్ పర్సన్ చంద్రకళావెంకన్న, ఉద్యోగులు

నల్లగొండ : ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పంచాయతీరాజ్‌శాఖ అధికారులు, సిబ్బంది

మునుగోడు : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

కట్టంగూర్ : ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

హాలియా : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

నందికొండ : ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీఐ బీసన్న, వైస్ చైర్మన్ నాగరాణీవిక్రమ్, నాయకులు

త్రిపురారం : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తాసీల్దార్ ప్రమీల, సిబ్బంది

చిట్యాల : మండల పరిషత్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది

మర్రిగూడ : ఎంపీడీఓ కార్యాలయంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు

నల్లగొండలో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీఎన్‌జీఓస్ నాయకులు

బీసీలపై ప్రధాని మోదీకి ప్రేమ లేదు

● బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

మర్రిగూడ, సెప్టెంబర్ 26 : బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రధాని నరేంద్రమోదీకి అసలు బీసీల మీద ప్రేమ లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. గురువారం మండలకేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జాతీయ స్థాయిలో బీసీ కులగణన చేపట్టి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆరు నెలలుగా గల్లీ నుంచి ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం వరకు ఆందోళన చేశామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధమవగా కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చామన్నారు. చలో హైదరాబాద్‌కు పిలుపునిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దిగొచ్చి రిజర్వేషన్లు తేల్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిందన్నారు. సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలకూరి కిరణ్, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, సంఘం నాయకులు కందుల ప్రభాకర్, పగిళ్ల సత్యనారయణ, జాజుల భాస్కర్, నక్క శ్రీనివాస్, ఆంజనేయులు, పత్తిరెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

జీఓ 25ను రద్దు చేయాలని ఎస్‌జీటీల నిరసన


నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

నల్లగొండ సిటీ, సెప్టెంబర్ 26: జీఓ నం.25ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ కనగల్ మండలంలోని స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఎస్‌జీటీలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్త చేశారు. ఈ సందర్భంగా సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివన్ గౌడ్ మాట్లాడుతూ ఎస్జీటీల సమస్యలు పరిష్కరించాలని, ప్రాథమిక పాఠశాల ఉనికికే ప్రమాదకంగా మారిన జీఓ25ను రద్దు చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక పీఎస్‌హెచ్‌ఎం పోస్టు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

కోటేశ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

శాలిగౌరారం, సెప్టెంబర్ 26 : మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన గుండాల కోటేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతడి స్నేహితులు (స్థానిక జడ్పీహైస్కూల్‌లో 2006–07 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు) గురువారం కోటేశ్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.57వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెరుమాండ్ల నరేశ్, జోలం రమేశ్, గుండ్లపల్లి శ్రావణ్‌కుమార్, మహేశ్, రామలింగాచారి, ఆంజనేయులు, నాగరాజు, రవి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్త మృతికి మాజీ ఎమ్మెల్యే సంతాపం

దేవరకొండరూరల్, సెప్టెంబర్26 : మండలంలోని తాటికోల్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త ప్రసాద్ గురువారం మృతి చెందాడు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గ్రామానికి వెళ్లి ప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్, నాయకులు గోపాల్‌గౌడ్, ప్రభాకర్‌రావు, బొడ్డుపల్లి కృష్ణ ఉన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

నీలగిరి, సెప్టెంబర్ 26 : నల్లగొండలోని రామగిరిలోగల చైల్డ్ వెల్ఫేర్ సొసైటీ విద్యార్థులకు గురువారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు, పెన్నులు, కూర్చునే పట్టాలను చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ పర్యటన సందర్భంగా విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించిన కలెక్టర్ చేసిన సూచనల మేరకు వస్తువులను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ వైస్‌చైర్మన్ డాక్టర్ ఏసీహెచ్ పుల్లారావు, యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు జెల్లా దశరథ, ప్రభాకర్‌రెడ్డి, స్కూలు ప్రదానోపాధ్యాయుడు జానకిరాములు, వలంటీర్లు సద్దాంహుస్సేన్, శ్రీనివాస్, నరేశ్ పాల్గొన్నారు.

ఎంఈఓకు సన్మానం


ఎంఈఓ అమృతాదేవిని సన్మానిస్తున్న ఇడెం కైలాసం, భీమగాని జంగయ్య

గట్టుప్పల్, సెప్టెంబర్ 26 : మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన అమృతాదేవిని గురువారం బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఇడెం కైలాసం, లయన్స్ క్లబ్ కార్యదర్శి భీమగాని జంగయ్య శాలువాతో సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమెను కోరారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

సీఐ కరుణాకర్

సదస్సులో మాట్లాడుతున్న సీఐ కరుణాకర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 26: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని సీఐ కరుణాకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గురుకుల పాఠశాలలో మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాల నిర్మూలనతోపాటు, షీటీం, డయల్ 100 వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా గంజాయి, మాదకద్రవ్యాలు విక్రయించినా, సేవించినా వారి వివరాలను పోలీసులకు అందించాలని సూచించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

చండూరు : గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎస్‌ఐ వెంకన్న సూచించారు. గురువారం చండూరు డిగ్రీ కళాశాలలో మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మత్తు పదార్థాల వద్ద కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్‌శ్యామ్, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ పీఓ డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాగర్ కాల్వలో గల్లంతైన వారి మృతదేహాలు లభ్యం


తల్లి మరణ వార్తతో రోదిస్తున్న శైలజ కుమార్తెలు

నిడమనూరు, సెప్టెంబర్ 26 : మండలంలోని బొక్కమంతల పహాడ్ వద్ద నాగార్జున సాగర్ ఎడమ కాల్వలో పడి గల్లంతైన వేమవరపు సాయి (26), మేదరి శైలజ (24) మృతదేహాలు గురువారం లభ్యమయ్యాయి. బుధవారం సాయంత్రం బట్టలు ఉతికేందుకు కాల్వ వద్దకు వెళ్లిన వేమవరపు సాయి,మేదరి శైలజ, అవిరెండ్ల రమాదేవి ప్రమాదవశాత్తు కాల్వలో పడగా స్థానికులు చీర సాయంతో రమాదేవిని బయటికి లాగి రక్షించగా మిగిలిన ఇద్దరు గల్లంతైన విషయం తెలిసిందే. గల్లంతైన వారి కోసం పోలీసులు, వారి బంధువులు గురువారం కాల్వ వెంట గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం వరకు కూడా ఆచూకీ లభించక పోవడంతో గజ ఈతగాళ్లను రప్పించి గాలించారు. త్రిపురారం మండల పరిధిలోని కంపాసాగర్ బ్రిడ్జి వద్ద శైలజ మృతదేహం, కంపాసాగర్ చెరువు వద్ద సాయి మృతదేహాన్ని గుర్తించి పోలీసులు వెలికి తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమి త్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు.

అనాథలైన చిన్నారులు

సాగర్ ఎడమ కాల్వలో గల్లంతై మృతి చెందిన మేదరి శైలజకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆమె త్రిపురారం ఇందిరమ్మ కాలనీలో కొత్తగా ఇల్లు నిర్మించుకొని వచ్చే నెల 3న గృహ ప్రవేశం చేయాలని నిర్ణయించుకుంది. అంతలోనే ఆమె మృతి చెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. తల్లిని కోల్పోయిన ముగ్గురు కుమార్తెలు తల్లడిల్లారు. వారి రోదనలు చూసిన స్థానికులు కూడా కంటతడి పెట్టారు.

నేడు పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

మిర్యాలగూడ, సెప్టెంబర్ 26: పట్టణంలోని ఎఫ్‌సీఐ సబ్‌స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి వెంట ఏర్పాటు చేసిన టవర్లకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నందున శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ ఎస్.వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని రెడ్డికాలనీ, కాకతీయ స్కూల్, సాగర్‌రోడ్డులోని కొంత భాగం, ఫ్లై ఓవర్ వద్ద పెట్రోల్ బంక్ నుంచి కరాచీ బేకరి వరకు ఒక వైపు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.